01ATP18F_01ATP18F.qxd 18-02-2024 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 19 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

# విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం










పుట్టపర్తిలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలుకుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఆర్.జె.రత్నాకర్, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, సబ్ కలెక్టర్ అపూర్వభరత్, ఆర్‌డిఓ భాగ్యరేఖ

**పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా రాప్తాడులో జరగబోయే సిద్ధం సభ పర్యటనకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయంకు విచ్చేయగా ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ఉమ్మడి అనంతపురంజిల్లాలో పర్యాటనలో భాగంగా ఆదివారం గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మధ్యాహ్నం 03:10 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేదుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎష్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, పుట్టపర్తి తహశీల్దార్ వేణుగోపాల్, పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక హెలీకాప్టర్ ద్వారా అనంతపురం జిల్లా రాప్తాడుకు బయలుదేరి వెళ్ళారు. తిరిగి సాయంత్రం 06:00 గంటలకు ముఖ్యమంత్రి శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక విమానంలో గన్నవరంవిమానాశ్రయంకు బయలుదేరి వెళ్ళారు. తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రికి మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డితో పాటు పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

# మండుటెండలో సీఎం జగన్ సభలో జనంకష్టాలెన్నో..

- మీడియా గ్యాలరీలోకి చొచ్చుకొచ్చిన జనం - మీడియా ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు..

**అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో ఎలా వ్యవహరించాలన్న దానిపై కార్యకర్తలకు దిశ నిర్దేశం ఇచ్చేందుకు రాప్తాడులో సిద్ధం సభను నిర్వహించారు. ఈ సభకు అనంతపురం జిల్లా నుంచి కాకుండా రాయలసీమలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనం వచ్చారు. ప్రత్యేక బస్సులు, వాహనాల్లో జనాన్ని సమీకరించారు. సభ ముగిసే సమయంలో కూడా దూర ప్రాంతాల నుంచి జనంతో బస్సులు వస్తూనే ఉన్నారు. జనసమీకరణలో నేతలు సక్సెస్ అయ్యారు. అయితే మండుటెండలో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, సామాన్య జనాలు పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు. జనం ఎక్కువగా సమీకరించడంతో ఒకరినొకరు తోసుకునేందుకు ఇబ్బందిపడ్డారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం వరకు నిలబడే ఉండాల్సి వచ్చింది. కొన్ని సందర్భాల్లో నీళ్లు, మజ్జిగ దొరక్క ఎన్నో ఇక్కట్లు పడ్డారు. మహిళలు అయితే జనం మధ్య ఇరుక్కుని పడిన కష్టాలు చెప్పలేనివి. స్పృహ తప్పి పడిపోయిన వారు కూడా ఉన్నారు.వేదిక ముందు బాగంలో మీడియా గ్యాలరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఆ గ్యాలరీ వెనుకబాగంలో ఖాళీగా ఉందన్న కారణంతో ఎవరో చెప్పిన మేరకు సామాన్య జనాన్ని గ్యాలరీలోకి వదిలారు. దీంతో మీడియా సిబ ్బంది అనేక అవస్థలకు గురయ్యారు. తోపులాటలో మీడియా సిబ్బంది కింద పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. మీడియా గ్యాలరీలో జనాన్ని అదుపు చేయండని, ముందు భాగంలో ఉన్న పోలీసు అధికారులను పదేపదే అడిగినా పోలీసు అధికారులు స్పందించలేదు. పోలీసు అధికారుల నిర్లక్ష్యం కూడా ఇక్కడ అద్దం పట్టినట్లు కనిపిస్తోంది. ఇదే సమయంలో ఎక్కువ జన సమీకరణ వల్ల తోపులాట ఎక్కువ కావడం పలు విమర్శలకు గురి చేస్తోంది. మండుటెండలో వైసీపీ జెండాలు వైసీపీక్యాపులు కప్పుకున్నా ఇబ్బందులు తప్పలేదని మీడియా సిబ్బందిచెబుతున్నారు. సీఎం సభల్లో ఎప్పుడు మీడియా సిబ్బంది ఈ విధంగా ఇక్కట్లకు గురి కాలేదని,పలువురు మీడియా ప్రతినిధులు అభిప్రాయ పడుతున్నారు.

# జగన్‌కు ప్రజా బలం లేదనుకుంటే చంద్రబాబు పొత్తుల కోసం ఎందుకు పాకులాడుతున్నాడు

- ఒక జాతీయ పార్టీతో ప్రత్యక్షంగా.. మరో జాతీయ పార్టీతో పరోక్షంగా పొత్తులకు బాబు యత్నం
- వైసీపీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి మనం చేసిన అభివృద్ధి తెలియచెప్పాలి
- ఒక్కసారి మనకు అవకాశం ఇస్తేనే.. ఎంతో అభివృద్ధి చేశాం.. రెండు మూడోసారి అవకాశం ఇస్తే.. ఇంకా ఎంతో అభివృద్ధి చేయగలం
- పేదల బతుకులు బాగుపడాలంటే వైసీపీ మళ్లీ గెలవాలి
- రాప్తాడు సిద్ధం సభలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడి
- సభకు లక్షలాదిగా తరలి వచ్చిన జనం..



**అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలు ఎంతో కీలకం. ఈ ఎన్నికల్లో పేదల బతుకులు బాగుపడాలన్నా పేదల బతుకులు ఇంకా బాగుపడాలన్నా.. పేద పిల్లలు పెత్తందార్ల పిల్లలతో పోటీ పడి దేశంలోనూ, విదేశాల్లో చదివి రాణించాలన్నా వైసీపీ ప్రభుత్వం మళ్లీ రావాలి. ఈ ఎన్నికలు పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న వైసీపీకిపెత్తందారుల కొమ్ముకాస్తున్న తెలుగుదేశం పార్టీకి మధ్య జరుగుతున్న కురుక్షేత్ర పోరాటమని ఈ పోరాటంలో మనం గెలవాలంటే వైసీపీ ప్రభుత్వంలో మేలు జరిగిన లబ్ధిదారులు, వాలెంటీర్లు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు, స్టార్ క్యాంపెయిన్లుగా మారాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ 100 మందిని చైతన్యం చేసే స్థాయికి దిగాలని వైసీపీ ప్రభుత్వంలో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు పోలింగ్ రోజు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడులో లక్షలాది మంది వైసీపీ కార్యకర్తలు, అభిమానులు నాయకులతో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాల నుంచి ఎ మ్మెల్యేలు, మంత్రులు వైసీపీ నాయకులు కూడా హాజరయ్యారు. రాయలసీమ నుంచి అన్ని ప్రాంతాల నుంచి కార్యకర్తలు తరలి వచ్చారు. అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు, రాప్తాడు నియోజకవర్గం నుంచి ఇంకా ఎక్కువ సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు సభకు తరలి వచ్చారు. సభలో సీఎం తన ప్రసంగాన్ని మొదలు పెట్టక ముందు ప్రసంగం పూర్తి అయిన తర్వాత సభ మధ్యలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంపుపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రార్యంపుపై నడుచుకుంటూ వెళ్లి కార్యకర్తలకు, అభిమానులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివాదం చేశారు. ర్యాంపుపై సీఎం వెంట

మిగతా 2 లో....




# యుద్ధానికి సిద్ధమా..



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం జగన్

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు రాప్తాడు వేదికగా నిర్వహించిన సభ లక్షలాది మంది తరలి రావడంతో జన సముద్రంగా సభా ప్రాంగణం వెలిసింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సైతం సభ ప్రారంభంలోనే రాయలసీమలో సముద్రం కనిపిస్తోందని జన సముద్రం మధ్యలో రాయలసీమ బిడ్డకు నిండు మనస్సుతో అభివాదం చేస్తున్నానంటూ ఉత్సాహంగా తన ప్రసంగాన్ని ప్రారంభించారు. అంతకు మునుపు ప్రత్యేక హెలీక్యాప్టర్ ద్వారా సభ ప్రాంగణానికి చేరుకుని వేదిక మీదకు రాగానే సభా వేదికపైకి చేరుకుని వేదికపై ఉన్న దివంగతనేత వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులకు అభివాదం చేయడానికి సభ మధ్యలో ఏర్పాటు చేసిన ర్యాంపుపై వెళ్లి లక్షలాది మంది అభిమానులకు అభివాదం చేస్తూ ర్యాంపుపై నడిచారు. అక్కడ కొందరు పార్టీ శ్రేణులు అందించిన వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానంగా వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులను దిశ నిర్దేశం చేస్తూ 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్తానాలు గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా రైతులు, మహిళలు, విద్యార్థులు జీవితాల్లో వెలుగులు నింపేలా వైసీపీ పాలనలో జరిగిన అభివృద్దిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ ద్వారా లబ్ది పొందిన వారు రానున్న ఎన్నికల్లో స్టార్ క్యాంపెనర్లుగా మార్చాలని సూచించారు. పేద వారి భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు, ఎంతో కీలకమైన ఎన్నికల్లో మంచి చేస్తున్న ప్రభుత్వం కలకాలం ఉండేలా మరో అవకాశం వచ్చేలా ప్రజల్లో ప్రచారం నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా రానున్న ఎన్నికలే చంద్రబాబుకు చివరి ఎ న్నికలని తర్వాత వైసీపీ ప్రభుత్వమే ఉంటుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్తపని చేయాలని మిగతా 2 లో....



పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సీఎం జగన్
- జనసంద్రంగా మారిన రాప్తాడు వైసీపీ సమావేశం
- వైసీపీ శ్రేణులలో జోష్ నింపిన సీఎం జగన్
- అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండంటూ దిశానిర్దేశం
- ఓట్లు అడిగే హక్కుమనకే ఉందంటూ పార్టీ శ్రేణులకు సూచనలు
- లక్షలాదిగా తరలి వచ్చిన ప్రజానీకం

# సిఎం వెంట నడిచిన బోయ శాంతమ్మ

- సిద్ధం సభలో ప్రాధాన్యత



సిఎంకు స్వాగతం పలుకుతున్న దృశ్యం



సిఎంతో పాటు ఎంపి అభ్యర్థి శాంతమ్మ

**హిందూపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో భారీ సభగా నిలిచిపోయే సిద్ధం బహిరంగసభ ముఖ్యమంతి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. హెలిప్యాడ్‌లో ముఖ్యమంత్రికి విఐపిలతో కలిసి ఆమె ఘనస్వాగతం పలికారు. ఆ తరువాత భారీ సభలో తన ప్రసంగం తరువాత ర్యాంప్ మార్గంలో ప్రజల మధ్యలోకి సిఎం జగన్ వెళుతూ అభివాదం చేశారు. ఆ సమయంలో కూడా శాంతమ్మను సిఎం వెంట బెట్టుకెళ్లి కార్యకర్తలకు అభివాదం చేశారు. అనూహ్య రాజకీయ పరిణామాల క్రమంలో ఈ సారి హిందూపురం ఎంపి సీటును బోయ సామాజికవర్గానికి చెందిన శాంతమ్మను సిఎం జగన్ ఎంపిక చేశారు.

గుంతకల్లు ప్రాంతానికి చెందిన శాంతమ్మ గతంలో బళ్లారి ఎంపిగా పనిచేసిన అనుభవం హిందూపురం పార్లమెంట్ పరిధి ప్రజలకు ఉపయోగపడుతుందని భావించిన సిఎం ఈ మేరకు బోయ సామాజిక వర్గం బలంగా వుండే ఈ ప్రాంతంలో ఎంపిక చేయడం రాజకీయ వర్గాల్లో ఉత్కంఠను రేపింది. అధిష్టానం ఆశించిన విధంగానే ఆమె పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలో అహర్నిశలు తిరుగుతూ అటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇటు సామాజిక వర్గాలతో మమేకమవుతూ దూసుకపోతున్నారు.

02ATP27_02ATP27.qxd 18-02-2024 PM 10:54 Page 1



## మహాలక్ష్మి అమ్మవారికి పూజలు నిర్వహించిన కాలవ దంపతులు...

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**


మహాలక్ష్మి అమ్మవారికి పూజలు చేయిస్తున్న మాజీ మంత్రి కాలవ దంపతులు...

మహాలక్ష్మి అన్నదాన ఆశ్రమం నందు ఆశ్రమాధిపతి రఘుస్వామి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆయన సతీమణితో కలిసి మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. మాఘమాసం ఆదివారంను పురస్కరించుకొని డి.హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం సమీపంలో వెలసిన మహాలక్ష్మి ఆలయంలో తెదేపా మండల కన్వీనర్‌హనుమంతరెడ్డి దంపతులు, పార్టీశ్రేణులతోకలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పూజలు, దర్శనం అనంతరం గోమాత పూజచేసి ఆశ్రమాధిపతులైన రఘుస్వామి వారి ఆశీర్వచనం తీసుకున్నారు.

**మొదటి పూజతో గెలుపుతథ్యం....** శ్రీ మహాలక్ష్మి అన్నదాన ఆశ్రమంలో ఎన్నికలకుముందు ఎన్నికలబరిలో నిలిచినఅభ్యర్థులు ముందుగా అమ్మవారికి పూజలుచేయించిన వారే విజయం సధిస్తారన్న నమ్మకం(సెంటిమెంట్)ఆయా పార్టీఅభ్యర్థులమదిలో కొనసాగుతోంది. ఈనమ్మకం నాలుగు పర్యాయాలుగా కొనసాగుతోందని ఎన్నికల ముందు అభ్యర్థి ఎవరైతే ముందుగా ఇక్కడ అమ్మవారికి పూజలు చేయిస్తారో వారి గెలుపు తథ్యమని ఆశ్రమాధిపతి తెలిపారు. ఈ సారి సార్వత్రిక ఎన్నికల కంటే ముందే మాజీ మంత్రి కాలవ వారి సతీమణి, పార్టీ శ్రేణులతో అమ్మవారికి పూజలు చేయించడంతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాలవదే విజయమని స్వామీజీ, పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఈకార్యక్రమంలో ఆయనవెంట స్థానిక తెదేపా నాయకులు బిబిఆర్ తాయప్ప, వీరుపాక్షిగౌడ, న్యాయవాధి పంపాపతి, సోమన్నగౌడ, బోయ రాజు, బోయ మంజునాథ్, కోటి బసవ, దించే బసప్ప, విభిన్న ప్రతిభావంతులు విభాగం వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దం సభకు తరలి వెళ్లిన వైకాపా శ్రేణులు

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**


సీఎం సభకు వెళ్తున్న మలపనగుడి వైకాపా శ్రేణులు

అనంతపురం జిల్లా కేంద్రంకు సమీపంలోని రాప్తాడు నియోజకవర్గంలో జరుగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి సిద్దం సభకు


సిద్దం సభకు తరులుతున్న డి.హీరేహాళ్ వైకాపా శ్రేణులు

వైకాపా శ్రేణులు తరలి వెళ్లారు. ఆదివారం డి.హీరేహాళ్ మండలం నుండి వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డిల ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపిటిసిలు, వైకాపా కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో సీఎం సభకు తరలి వెళ్లారు. మండలంలోని ఆయా గ్రామాల వైకాపా శ్రేణుల అభిప్రాయం మేరకు రెండు నుండి మూడు బస్సులు వరకు జనాభా పాతిపదికన రవాణా సౌకర్యం కేటాయించినట్లు పలువురు వైకాపా నాయకులు, సర్పంచులు వివరించారు. సీఎం సభకు తరలి వెళ్లే అభిమానులకు, పార్టీ శ్రేణులకు, మద్దతుదారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఆ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. సిద్దం సభకు శ్రేణులకు అన్నీ సిద్దం చేసి ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో జనంను తరలించాలని నియోజకవర్గ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మండలంలోని మలపనగుడి, మడేనహళ్లి, జాజరకల్లు, డి.హీరేహాళ్, పులకుర్తి, నాగలాపురం, చెర్లోపల్లి, సోమలాపురం, కూడ్లురు, దొడగట్ట, కాదలూరు, ఎం.హనుమాపురం, మురడి, హులికల్లు గ్రామ పంచాయితీల నుండి వైకాపా శ్రేణులు, వాలంటీర్లు జనంను తరలించారు.

## సిద్దం సభకు వెళ్లిన మండల నాయకులు


సిద్దం సభకు బయల్దేరిన మండలంలోని కార్యకర్తలు

**శెట్టూరు, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**

మండల వ్యాప్తంగా అన్ని పంచాయితీల నుంచి రాప్తాడు దగ్గర నిర్వహించిన సిద్దం ప్రజాగర్జన సభకు మండలం నుంచి దాదాపు వంద బస్సులలో కార్యకర్తలు, నాయకులు సిద్దం సభకు బయల్దేరి వెళ్లారు. ప్రతి పల్లెటూరునుంచి జెండాలుచేతబట్టి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సంఘీభావం తెలిపేందుకు ఎంతో ఉత్సాహంగా ఉరకలేస్తూ తమ అభిమానాన్ని చాటి చెప్పేందుకు నాయకులు, కార్యకర్తలు బయల్దేరి రాప్తాడు సభకు వెళ్లారు. మండలం నుంచి ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు సభకు బయల్దేరి వెళ్లడంతో మండలంలోని నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రి కాలవ

**బొమ్మనహాళ్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**


నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి కాలవ

మండల కేంద్రమైన బొమ్మనహాళ్ కు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, సింగల్‌విండో మాజీ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున కుమార్తె పావని వివాహ వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు, కర్ణాటక రాష్ట్ర క్రీడ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మనూరు నాగేంద్ర, కురుగోడు మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొని పావని, సంతోష్ నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో వారితో పాటు రైతు రాష్రష్ట ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మెన్ చంద్రహాస్, టిడిపి సీనియర్ నాయకుడు అప్పారావు, తెలుగు రైతు నియోజకవర్గం అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేశులు, తిమ్మరాజు, కన్వీనర్ మాలపాటి ధనుంజయ, పయ్యావుల మోహన్, పయ్యావుల నాగరాజు, మాజీ డైరెక్టర్ మహేంద్ర, అధికార ప్రతినిధి ఎస్పీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దం సభకు తరలిన వైకాపా శ్రేణులు..

**కణేకల్లు, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**


సిద్దం సభకు తరలి వెళుతున్న వైకాపా నాయకులు..

మండల పరిధిలోని మాల్యాం గ్రామం నుండి వైకాపా శ్రేణులు రాప్తాడు సిద్దం సభకు ఆదివారం బయలుదేరి వెళ్లారు. వైసీపీ కుటుంబ సభ్యుడు బ్రహ్మానందరెడ్డి, మాజీ సర్పంచ్, సచివాలయ కన్వీనర్ మదిగౌడ, బూత్ కన్వీనర్లు రామ్‌తుల్లా, కురుబ సుధాకర్, శశిస్వామి, నాయకులు దుష్మంత్ గౌడ, ఇమామ్ వలీ, కురుబ వన్నూరుస్వామి, కుమ్మరి చంద్ర, కోమటి శివ, వడ్డేరుస్వామి, వడ్డే ఆంజి, భట్టి సీనప్ప, శివరామిరెడ్డి, భరత్, రవి, గద్దర్, సింహాద్రి, వడ్డే మహేష్, కృష్ణ, విజయ ఫీల్డ్ స్వామి, వెలుగు వందల స్వామి, హెచ్. శివశంకర్ మరియు గ్రామ ప్రజలు, వైయస్ఆర్‌సీపీ కుటుంబ సభ్యులు, నాయకులు తరలి వెళ్లారు.

## ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

**హిందూపురం టౌన్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**


విరాళం అందచేస్తున్న డాక్టర్ జక్కా నరేంద్ర

పట్టణంలోని ధనరోడ్డులో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో 27 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆలయం అభివృద్ధి కొరకు హిందూపురం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ జక్కా నరేంద్ర ఆదివారం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జక్కా నరేంద్ర మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో తాను భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నరేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికుని చికిత్సకు ఆర్థికసాయం


ఆర్థిక సాయం అందచేస్తున్న కార్మికులు

**హిందూపురం, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**

హిందూపురం రూరల్ తూముకుంట పారిశ్రామికవాడలోని రోల్వేల్ పరిశ్రమలో పనిచేసే సహచర కార్మికుని వైద్య చికిత్స కోసం తోటి కార్మికులు ఆదివారం 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తోటి కార్మికుని వైద్యం కోసం ఆర్థిక సాయం అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా కోడి శ్రీరంగనాథస్వామి రథోత్సవం

**లేపాక్షి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**


రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని సిరివారం గ్రామంలో వెలసిన కోడి శ్రీరంగనాథ స్వామి బ్రహ్మ రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా భక్తజన సందోహం నడుమ ఘనంగా జరిగింది. ఈ సంద్భంగా ఆలయంలో ఉదయం ట్రస్టి రామచంద్ర రావు ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు జరిగాయి.


రథాన్ని లాగుతున్న భక్తులు

అనంతరం వివిధ రకాల వుష్పాలతో అలంకరించి ప్రత్యేక వూజలు నిర్వహించారు. అదేవిధంగా నవగ్రహ హోమాలు, శాంతి హోమం నిర్వహించారు. కోడి రంగనాథస్వామి ఉత్సవ విగ్రహాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరినామస్మరణతో ఉత్సవ విగ్రహాన్ని రథం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన బ్రహ్మ రథోత్సవంపై విగ్రహాన్ని వుంచి పూజల అనంతరం గోవింద నామస్మరణతో రథోత్సవం ముందుకు సాగింది. గ్రామ వీధుల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని ముందుకు లాగారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, పాల్గొన్నారు.

## మీరు అంకితభావంతో చేసిన సేవ మమ్మల్ని ప్రయోజకుల్ని చేసింది

**- 23 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల అపర్వ కలయిక**

**శెట్టూరు, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**


పూర్వపు విద్యార్థుల కలయిక దృశ్యం

చెర్లోపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000–2001 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పిన అలనాటి గుపరువులు బి.వెంకటేషులు, సి.చంద్రమౌళి, ఆదినారాయణ, క్షదాక్షర బొమ్మయ్య, శివప్రకాష్, మల్లారెడ్డి, చెన్నరాయుడు, గంగాధర్, రవిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అలనాటి మధుర స్మృతులు నెమరువేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వెంకటేషులు, ఆదినారాయణ, చంద్రమౌళి, బొమ్మయ్య, క్షదాక్షర చెన్నారాయుడు, గంగాధర, మల్లారెడ్డి, రవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రామగిరి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**

20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుంటిమద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003–2004 విద్యా సంవత్సరమునకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంవత్సరానికి సంబంధించిన అందరూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యక్షతవహించారు.కార్యక్రమంలో భాగంగా ఆనాటి విద్యార్థిని,విద్యార్థులు తమతమ స్మృతులను పంచుకున్నారు. ఆహ్వానితులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులకు పలు విషయాలపట్ల సూచనలు, సలహాలు అందించారు. అనంతరం గురువులకు సత్కరించారు.


పూర్వ విద్యార్థుల కలయిక

## ఏపీయూడబ్ల్యూజే ఉరవకొండ డివిజన్ అధ్యక్షుడిగా కె.ఆనంద్ రావు

**- ఉరవకొండలో జరిగిన సమావేశంలో డివిజన్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక - హాజరైన ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అయూబ్**

**ఉరవకొండ, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త**


ఏపీయూడబ్ల్యూజే ఉరవకొండ డివిజన్ అధ్యక్షులు కె.ఆనంద్‌రావు

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఉరవకొండ డివిజన్ అధ్యక్షుడిగా కె.ఆనంద్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో ఆదివారం ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అయూబ్ ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి రమేష్‌బాబు, సీనియర్ జర్నలిస్టు షేక్షావలి పర్యవేక్షణలో రాయదుర్గం డివిజన్ ప్రచార కార్యదర్శి ఆవుల మనోహర్ ఎన్నికల అధికారిగా నూతన డివిజన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. సమావేశానికి హాజరైన


ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అయూబ్‌తో ఉరవకొండ డివిజన్ నూతన బాధ్యుల దృశ్యం

నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప మండలాలకు చెందిన మెజార్టీ జర్నలిస్టు సభ్యుల ఆమోదం మేరకు డివిజన్ కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఇతర కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, గౌరవాధ్యక్షులుగా బాలచంద్ర, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నరసింహనాయక్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ గఫూర్, సహాయ కార్యదర్శిగా రాంబాబు, కోశాధికారిగా అమరేష్‌లుఎన్నికయ్యారు. వీరితోపాటుసాల్మన్‌రాజ్,రఘు, సుధాకర్, జమీల్, ఎర్రిస్వామి కార్యవర్గ సభ్యులగా కొనసాగనున్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అయూబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో జర్నలిస్టుల సంఘాలు ఉన్నప్పటికీ ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టుల సమస్యలపరిష్కారానికి పోరాడుతూ రక్షణగాఉంటోందన్నారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన ఎలాంటి సమస్యలు ఏర్పడినా యూనియన్ వాటి పరిష్కారానికి ముందుంటుందన్నారు. సంఘాలు ఏవైనా జర్నలిస్టులందరూ ఒక్కటే కాబట్టి అందరూ ఐకమత్యంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు, అందించే ప్రయోజనాలు దక్కేలా యూనియన్ కృషి చేస్తుందన్నారు.

## పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు పాలిసెట్-2024 షెడ్యూల్ విడుదల

**- ఈనెల 20 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ, 27న పరీక్ష**

**- ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ**

**ఉరవకొండ, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త**


విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్–2024 షెడ్యూల్‌ను రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి విడుదల చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఈనెల 20వ తేదీ నుండి దరఖాస్తుల స్వీకరణ మొదలై ఏప్రిల్ 5వ తేదీ వరకు జరుగుతుందని ఏప్రిల్ 27న ప్రవేశ పాలిసెట్ పరీక్ష ఉంటుందన్నారు. 10వ తరగతి లేదా తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్షకై దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకునేవారు కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ సెంటర్, ఆన్‌లైన్, మీసేవ కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్లలో దరఖాస్తులు నింపి 400 రూపాయలను ఓసీ, బీసీ విద్యార్థులు, 100 రూపాయలను ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రుసుమును చెల్లించాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ వివరించారు.

## సిద్ధం సభకు భారీగా తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త**


ప్రత్యేక బస్సులో సిద్ధం సభకు తరలివెళుతున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

జిల్లాలోని రాప్తాడు వద్ద ఆదివారం జరిగిన వైసీపీ సిద్ధం సభకు ఉరవకొండ నియోజకవర్గం నుండి వైసీపీ శ్రేణులతోపాటు అభిమానులు పెద్దఎత్తున తరలివెళ్లారు. పల్లె పల్లె నుండి ప్రత్యేక బస్సులు, ఇతరత్రా వాహనాల్లో తమ అభిమాన నేత, వైసీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సభలో పాల్గొనేందుకు వెళ్లారు. ఎన్నికల సమరశంఖాన్ని పూరించడానికి నిర్వహిస్తున్న సిద్ధం సభకు ఉరకలేసే ఉత్సాహంతో పార్టీ జండాలు చేతబట్టి జై జగన్ అంటూ నినదిస్తూ పయణమయ్యారు.

## రాయలసీమ నమ్మక ద్రోహి జగన్‌రెడ్డి

**- జగన్ రెడ్డి ఓటమిని దేవుడు ముందే రాసిపెట్టాడు**

**- తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**

**పెనుకొండ, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త**


మాట్లాడుతున్న తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

రాయలసీమ నమ్మక ద్రోహి జగన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. ఆదివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. సిద్ధం పేరుతో రాప్తాడుకు ఎందుకు వస్తున్నాడో అంతుచిక్కని విషయం అన్నారు. దేనికి సిద్ధమో రాయలసీమ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాయలసీమ యువత కోసం పరిశ్రమలు తీసుకొచ్చారా..? రైతుల కోసం తాగు, సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేశారా..? అని ఆమె ప్రశ్నించారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు హామీ ఇచ్చిన విధంగా జీతాలు పెంచారా, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీ నెరవేర్చారా..? నిరుద్యోగ యువత కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సీ ఎక్కడ జగన్ అని మండి పడ్డారు. జగన్‌కు దేవుడు ఓటమి రాసిపెట్టాడని వైసీపీ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు లేక పక్క జిల్లాల నుంచి తీసుకొస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డికి సీమ ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పాలని, జగన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా చిత్తు చిత్తుగా ఓడించి రాయలసీమ భవిష్యత్తును కాపాడుకుందామని ఆమె ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి.ఆంజినేయులు, గుట్టురు మాజీ సర్పంచు సూర్యనారాయణ, మాగే చెరువు సర్పంచు నరసింహులు, త్రివేంద్రనాయుడు, చిన్న పోతన్న, అంజినప్ప, వీరచిన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు ప్రజా బలం లేదనుకుంటే చంద్రబాబు పొత్తుల కోసం ఎందుకు పాకులాడుతున్నాడు



**మొదటిపేజి తరువాయి...** సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలసీల రఘురామ్, ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహాన్‌రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయు దుని కూడా ప్రశ్నించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక వైఎస్. జగన్‌కు ప్రజా బలం లేదనుకుంటే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పొత్తుల కోసం ఎందుకు పాకులాడుతున్నాడో అన్నది ప్రజలు ఆలోచించా లన్నారు. జగన్ ప్రభుత్వం ఇంటింటికీ మేలు చేయడం వల్ల వైసీపీ ప్రభుత్వానికి ప్రజా బలం చెక్కు చెదరలేదు. గ్రామాలతోపాటు పట్టణాల్లో కూడా అభివృద్ధిలో, సంక్షేమ కార్యక్రమాల్లో జగన్ మార్కు కనిపిస్తోంది. అందుకే టిడిపి అదినేత చంద్రబాబునాయుడు పొత్తులకు పాకులాడుతు న్నారు. ఒక జాతీయ పార్టీతో ప్రత్యక్షంగా, మరో జాతీయ పార్టీతో పరోక్షంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పొత్తులు కొనసాగించేందుకు సన్నాహాలు చేస్తున్నారని చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మవద్దని సీఎం జగన్‌మోహాన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మూడు సార్లు ముఖ్యమంత్రిగా, 14 ఏళ్లు రాష్ట్రాన్ని పరిపాలించాడు.. రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని ప్రజల్లో నమ్మకం కోల్పోయాడన్నారు. చంద్రబాబుకు వృద్దాప్యం వస్తోందని, ఎన్నికలు దాటితే 80 ఏళ్ల వయస్సు వస్తుందని రాష్ట్రానికి అభివృద్ధి ఏం చేస్తాడని ఆయన ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆయనకు తోడు దత్తపుత్రుడు ఇతర పచ్చ మీడియా కలిసి మోసపు హామీలతో ప్రజలను నమ్మించేందుకు వస్తున్నారు. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో ఆరు పథకాలతోపాటు, మరో ఆరు పథకాలు ప్రకటించి టిడిపి అధినేత సరికొత్త మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వాటిని ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. 2009, 2014, 2019 ఎన్నికల్లో టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో పలానా పనులు చేస్తామని ప్రకటించడంతోపాటు ఎన్నికల్లో ఎన్నికల సభల్లో చంద్రబాబునాయుడు హామీలు ఇచ్చాడని, ఎన్నికల తర్వాత మేనిఫెస్టోలను గాలికి వదిలేశాడని, ఈమోసపు చర్యలను వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, వాలెంటీర్లు ఇంటింటికీ వెళ్లి తెలియచెప్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

**జగన్ 125 సార్లు బటన్ నొక్కాడు :** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక 57 నెలల్లో 125 బటన్ నొక్కి 2.55 లక్షల కోట్లు పేదల అభ్యున్నతే ధ్యేయంగా వారి ఖాతాల్లోకి జమా చేసి చరిత్ర సృష్టించామని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఇందులో 80శాతం డబ్బులు నా ఎస్సీ, నా బిసి, నా మైనార్టీ వర్గాలకు అందించామని, ప్రతి పేద కుటుంబాన్ని పైకి తీసుకొచ్చేందుకు చూశామని ఆయన వెల్లడించారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా ఏ ఇంటిలో చూసినా జగన్ ప్రభుత్వం వల్ల మేలు జరిగిందని, సంక్షేమంలో జగన్‌మార్కు కనిపిస్తోందన్నారు. పల్లెల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పడ్డామన్నారు. సామాజిక న్యాయం పాటించి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేయడం వల్ల జనం గుండెల్లో జగన్ ఉన్నాడని అందుకే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఆయన వెల్లడించారు.

**ఎన్నికల్లో రెండు బటన్‌లు నొక్కాలని ప్రజలను కోరుకుంటున్నా..** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం 125 సార్లు బటన్ నొక్కి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపామని అందుకు ప్రతిఫలంగా రాబోయే ఎన్నికల్లో ప్రజలు రెండు బటన్‌లు నొక్కి వైసీపీకి ఓట్లు వేయాలని ఒక బటన్ ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థికి, మరో బటన్ ఎంపి వైసీపీ అభ్యర్థికి ఓటు వేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా వైసీపీ ప్రభుత్వం వివిధ పథకాల రూపాల్లో ప్రజలకు చేసిన మేళ్లను వివరించాలని, పేదల పార్టీ వైసీపీకి, పెత్తందార్ల పార్టీ తెలుగుదేశంకు మధ్య జరగనున్న చారిత్రాత్మక ఎన్నికల్లో రాష్ట్రంలో 175 స్థానాలకు 175 అసెంబ్లీ సీట్లు 25 ఎంపీ స్థానాలకు 25 ఎంపి సీట్లలో వైసీపీ అభ్యర్థులు గెలవాలన్నదే మన టార్గెట్‌గా పెట్టుకోవాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లోనే ఉండాలి.. సైకిల్ ఎప్పుడూ బయట ఉండాలి, తాగిన టీ గ్లాస్ ఎప్పుడూ సింకులో ఉండాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరోక్షంగా టిడిపి, జనసేనలకు చురకలంటించారు. రాప్తాడు ఎమ్మెల్యేతో పుదుర్తి ప్రకాష్‌రెడ్డి తన ప్రసంగంలో వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించడంతోపాటు రెండోసారి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చూసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ చరణ్, 20 జిల్లాల వైసీపీ జిల్లా ఇన్‌చార్జ్‌లు పైలా నరసింహయ్య, బివి.రామయ్య తదితరులు ప్రసంగించారు. ఈ సభలో ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలకు చెందిన వైసీపీల ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల సమన్వయ కర్తలు, జడ్పి చైర్మన్‌లు తదితర కార్పోరేషన్ల చైర్మన్‌లు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## యుద్దానికి సిద్దమా..

**మొదటిపేజి తరువాయి...** పిలుపునిచ్చారు. 57 వైసీపీ పాలనలో 125 సార్లు మీ జగనన్న బటన్ నొక్కి సంక్షేమాన్ని అందించారని, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులకు 2 బటన్‌లు నొక్కి వారి గెలుపునకు లబ్ధిదారులు బాసటగా నిలిచేందుకు ప్రతి కార్యకర్త ముందుండి నడిపించాలని పిలుపునిచ్చారు. మీ జగన్‌మీకుఎల్లప్పుడు తోడుగా ఉంటారని, ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి మా నాయకుడు మాట ఇచ్చారంటే చేస్తాడంతే అని చెప్పాలని దిశ నిర్దేశం చేశారు. లక్షలాది



మంది మండు టెండను సైతం లెక్క చేయకుండా ఉదయం నుంచి సాయంత్రం సభ ముగిసే వరకు సభా ప్రాంగణంలోనే ఉండి పార్టీ పట్ల నిబద్దతను చాటుకున్నారు. సభా ప్రాంగణానికి సీఎం జగన్ చేరుకునే వరకు సాంస్కృతిక విభాగం రీజనల్ అధ్యక్షులు రిలాక్స్ నాగరాజు అధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పార్టీ శ్రేణులను ఉత్తేజ పరిచాయి. సీఎం జగన్‌పై ఈ సందర్భంగా పాడిన పలు పాటలకు పార్టీ శ్రేణులు చిందులు వేస్తూ మైమరిచిపోయారు. ఎటు చూసినా వైసీపీ జెండాలు, సిద్దం స్టిక్కర్లతో సభా ప్రాంగణంతోపాటు పరిసర ప్రాంతమంతా నిండిపోయాయి. సభా ప్రాంగణంతోపాటు ప్రధాన రహదారి సైతం జనసంద్రంగా కనిపించింది. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, నారాయణస్వామి, ఇన్‌చార్జ్‌మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రులు, ఆర్‌కె.రోజా, ఉషాశ్రీ చరణ్, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, శంకర్‌నారాయణ, బాలనాగిరెడ్డి, కంగాటి శ్రీ దేవి, శిల్పా, రవితోపాటు, ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, రెడ్డప్ప, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యా, బివై.రామయ్య, నగర మేయర్ వసీం, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతోపాటు రాయలసీమ పరిధిలోని ఎంపిలు, ఎమ్మెల్యేలు, పలు కార్పోరేషన్ చైర్మన్లతోపాటు పెద్ద ఎత్తున పార్టీ నేతలు పాల్గొన్నారు.

03ATP18_03ATP18.qxd 18-02-2024 PM 11:06 Page 1



## సిండికేట్‌నగర్ నుంచి సిద్ధం సభకు తరాలివెళ్ళిన నాయకులు



సిండికేట్‌నగర్ నుంచి సర్పంచ్,ఎంపిటిసి ఆధ్వర్యంలో సిద్ధం సభకు తరలివెళ్ళుతున్న నాయకులు,కార్యకర్తలు.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గం కేంద్రంలో నిర్వహిస్తున్న సిద్ధం సభ కార్యక్రమానికి అనంత రూరల్ మండలం సిండికేట్‌నగర్ నుంచి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్,ఎంపిటిసి గౌస్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, నాయకులు బాలకృష్ణ, రామ్మోహన్ ,రామాంజినేయులు,డిలర్ రామాంజినే యులు,డీష్ రమేష్,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరాలివెళ్ళి విజయవంతం చేయడం జరిగిందని వారు తెలిపారు.

## రాచానపల్లి నుంచి సిద్ధం సభకు తరాలివెళ్ళిన నాయకులు



రాచానపల్లి నుంచి సిద్ధం సభకు తరలివెళ్ళుతున్న నాయకులు,కార్యకర్తలు.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి18ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గం కేంద్రంలో నిర్వహిస్తున్న సిద్ధం సభ కార్యక్రమానికి అనంత రూరల్ మండలం రాచానపల్లి నుంచి నాయకులు వై.రామకృష్ణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, శ్యాం,డిలర్ అశోక్‌ఆనందరెడ్డి, కార్యకర్తలు తరలివెళ్ళి విజయవంతం చేయడం జరిగిందని వారు తెలిపారు.

## కొడిమి నుంచి సిద్ధం సభకు తరాలివెళ్ళిన నాయకులు



గ్రామ కన్వీనర్ రామాంజనరెడ్డి ఆధ్వర్యంలో సిద్ధం సభకు తరలివెళ్ళుతున్న నాయకులు,కార్యకర్తలు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గం కేంద్రంలో నిర్వహిస్తున్న సిద్ధం సభ కార్యక్రమానికి అనంత రూరల్ మండలం కొడిమి నుంచి గ్రామ కన్వీనర్ రామాంజనరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మభిళాలు పెద్ద ఎత్తున తరాలివెళ్ళి విజయవంతం చేయడం జరిగిందని వారు తెలిపారు.

## సీయం సభకు భారీగా తరలిన జనం



సియం సభకు తరలి వెళ్లుతున్న వైఎస్ఆర్ కార్యకర్తలు

ఆత్మకూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాప్తాడు మండల కేంద్రంలో వైఎస్ఆర్ పార్టీ నిర్వహించిన సిద్ధం సభకు ఆత్మకూరు మండలం నుంచి భారీగా కార్యకర్తలు, నాయ కులు తరలి వెళ్ళారు. ఆదివారం పి.యాలేరు గ్రామంలో వైఎస్ఆర్ నాయకులు ఫణీరెడ్డి, వైఎస్ యంపిపి నీలిమ ఆధ్వర్యంలో సిద్ధం సభ విజయవంతం చేయడా నికి కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తును ఆర్టీసీ బస్సులలో తరలి వెళ్లారు.

# కర్ణాటక వార్తలు

## లోక్‌సభ ఎన్నికల్లో 20సీట్లు గెలిపించండి : మండ్యజిల్లా ప్రజలకు సిద్దరామయ్య మనవి



మండ్యజిల్లా మళవళ్లిలో ఆదివారం అభి వృద్ధిపనులకు శంకుస్థాపన చేసి సభలో మాట్లాడుతున్న సిఎం సిద్దరామయ్య

మండ్య(మళవళ్లి), ఫిబ్రవరి18,ప్రభాతవార్త ప్రతినిధిః త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికల్లో కర్ణాటక నుంచి కనీసం 20 సీట్లుగె లిపించి ప్రజలు కాంగ్రెస్ పార్టీను దీవించాలని సిఎం సిద్దరామయ్య మనవిచే శారు. ఆయన ఆదివారం మండ్య జిల్లా మళవళ్లి టౌన్‌లో 400కోట్ల రూపాయల అభి వృద్ధిప నులకు శంకుస్థాపన చేసి బృహత్ బహిరంగసభలో మాట్లాడారు. మళవళ్లి నియోజక వర్గాన్ని తన సొంత నియోజకవర్గంగా భావించి ఉదారంగా నిధులు ఇచ్చామని సిఎం తెలిపారు. కాంగ్రెస్ సర్కారు అమలచేస్తున్న అయిదు గ్యారంటీ పథకాలకు ఈ ఏడాది 58వేల కోట్లు రూపాయలను కేటాయి ంచినట్లు చెప్పారు.నిరుడు జూన్11న ప్రారంభించిన మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణం శక్తి పథకంలో నేటి వరకు 155కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని చెప్పా రు.నిత్యం ఆర్టీసి బస్సుల్లో బిఎంటిసి బస్సుల్ల 60లక్షల మంది మహిళలు ఫ్రీగా ప్రయాణిస్తున్నారు.దీంతో వారి ఆర్థికస్థితి మెరుగుపడిందని చెప్పారు. గృహలక్ష్మి పథకంలో నెలకు కోటీ ఇరవైలక్షల మంది మహిళలకు తలా 2వేల రూపాయల వంతున ధనసహాయం నగదుబదిలీ ద్వారా ఇస్తున్నట్లు చెప్పారు. గత ఎనిమిదినెలల్లో కర్ణాటక ప్రజలు నెలకు 4.5కోట్ల మంది ప్రభుత్వ ధనసాయం వివిధ రూపాల్లో పొందుతున్నారని చెప్పారు.కాంగ్రెస్ ఓటర్లకిచ్చిన హామీలను నెరవేర్చుతుంది.ఓటర్లు కూడా కాంగ్రెస్‌ను గెలిపించి సిద్దరామయ్యను బలపరచాలని సిఎం మనవి చేశారు.అయిదు సంవత్సరాల బిజె పి పాలనలో ఎన్నడు ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజలకు మేలుచేయని బిజెపిని దేనికోసం గెలిపించాలని ప్రశ్నించారు. జనతాదళ్ ఎస్ పార్టీ నాయకులు ప్రజలకోసం ఏపని చేయకుండా కేవలం అధికారం కోసం బిజెపితో చేతులు కలిపారని ఆరోపించారు.ఈ రెండు పార్టీలు ఏకమైనా కూడా కాంగ్రెస్‌ను ఏమీ చేయలేరని అన్నారు.కర్ణాటకలో ఇపుడు బిజెపి ఒకేపార్టీ ప్రతిపక్షంగా ఉందని చెబుతూ జెడిఎస్ బిజెపితో విలీనమైన తన ప్రతిపక్ష పార్టీ పాత్రను మర్చిపోయిందని విమర్శించారు .జెడిఎస్‌కు ప్రతిపక్ష పార్టీగా పనిచేసే వీలు లేకుండా పోయిందని చెప్పారు. దేశంలో ప్రజాస్వా మ్యం రక్షించాలంటే కాంగ్రెస్‌ను గెలిపించటమే మార్గమని చెప్పారు.మేము 28లోక్‌సభ సీట్లు గెలుస్తామని చెప్పటం లేదు.బిజెపి 28 గెలుచుకుం టామని బీరాలు పోతుంది.ఆపార్టీకు గతంలో 25ఎంపీలను గెలిపించినా రాష్ట్రానికి వీసవెత్తు ప్రయోజనం కలగలేదని ఆరోపించారు. కరవు సాయం అడిగేందుకు బిజెపి ఎంపీలు లోక్‌సభలో నోరు విప్పలేదని దెప్పిపొ డిచారు. సభలో మంత్రులు సతీష్ జారకిహోళి,హెచ్‌సి. మహదేవప్ప ,ఎన్.చెలువ రాయస్వామి ఎంఎల్‌ఏ నరేంద్ర స్వామి పాల్గొన్నారు.

## బళ్లారి జిల్లా హరగినదోణి గ్రామానికి మంచినీటి సరఫరాను ప్రారంభించిన మంత్రి బి.నాగేంద్ర

బళ్లారి,హరగినదోణి,ప్రభాతవార్త ప్రతినిధిః బళ్లారి నగరం శివారులోని హరగినదోణి గ్రామ ప్రజలు ఆదివారం ఆనంద డోలికల్లో మునిగి పోయారు.గత పది సంవత్సరాల నుంచి అక్కడి ప్రజలు త్రాగునీటి ఎద్దడితో అలమటిస్తున్నారు.వీరి సమస్యలను గంభీరంగా పరిగణించిన జిల్లా ఇంఛార్జీ మంత్రి బి.నాగేంద్ర హరగినదోణి గ్రామానికి సమీపంలోని అల్లీపుర చెరువు నుంచి పైపుల ద్వారా త్రాగునీటిని రప్పించి ప్రజల దాహార్తిను తీర్చారు. మంత్రి సంకల్పంతో ప్రజలకుశాశ్వతమైన త్రాగునీటి వనరులు లబించాయి. చెరువు నుంచి పైపుల ద్వారా నీటి సరఫరాను మంత్రి ప్రారంభించారు.దీంతో స్థలంలో ఉన్న బాలలు పైపుల నీటితో తడిచిముద్దయ్యారు.

## తెలుగు దేశం పార్టీ గెలుపుకు కృషి చేద్దాం - టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ



మాట్లాడుతున్న టిడిపి నేతలు

శింగనమల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రానున్న సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేద్దామని టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని రామ స్వామి దేవాలయంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తల సమావేశం నిరహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరికి టికెట్టు ఇచ్చినా అందరూ కలిసి కట్టుగా ఐక్యమత్యంగా అభ్యర్థిని గెలిపించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సి.వెకటేష్, బోయ సత్య నారాయణ, కురాకు రాముడు, ఆదినారాయణ, బోయ అక్బర్, శంకర్, ముంతా వెంకటేష్, బెస్త చిన్న ఆంజినేయులు, జడేజా, నన్నేసాబ్, బెస్త కృష్ణ మూర్తి, శంకర్, రాముడు, ఇస్మాయిల్, రాజశేఖర్‌యాదవ్, మహేష్‌యాదవ్, నాగరాజు, బాలకృష్ణ యాదవ్, శివ, వడ్డే ఆంజినేయులు, బోయ నాగరాజు, బోయ వీరాంజి, అంకన్న, నెట్టే పవన్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిద్ధం సభ కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణా పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం - బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాప్తాడులోని వైసీపీ సిద్ధం సభలో కవరేజ్‌కోసం వెళ్లిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై వైసీపీ రౌడీలు దాడిచెయ్యడాన్ని తీర్వంగా ఖండిస్తున్నామని శింగనమల టిడిపి ఇంచార్జి బండారు శ్రావణీ అన్నారు.ఈ సందర్భంగ వారు మీడియాతో మాట్లడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రక్షణ కరువైందని తెలిపారు.రాష్ట్రంలో జరిగే విషయాలను ప్రజలవద్దకు తీసుకువెళ్తున్న మీడియా ప్రతినిదుల పై కూడ సాక్షాత్తు రాష్ట్ర సీఎం సభలో వైసిపి రౌడీ మూకలు రెచ్చిపోయి దాడిచేశారన్నారు.మీడియా ప్రతినిధి పై దాడిచేసిన వైసీపీ కార్యకర్తల పైవెంటనే కేసునమోదు చేయాలని డిమాండ్‌చేశారు.రానున్న ఎన్నికల్లో ప్రజలే వైసీపీకి తగిన బుద్ధిచెప్పి ఇంటికి సాగనంపుతారన్నారు.

## ఫోటో జర్నలిస్టుపై దాడి హేయమైనచర్య - జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాప్తాడు వేదికగా నిర్వహించిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్టుపై దాడి హేయమైనచర్యని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ అన్నారు. ఓటమి భయంతో అభ ద్రతాభావంతోనే వైసిపి నాయకులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర గణనీయమైందని, అలాంటి పాత్రికేయులపై దారి జరగడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. పోలీసులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జనసేన పార్టీ తరుపున ఫోటో జర్నలిస్టు కృష్ణకు సంఘీభావం తెలిపారు.

## భద్రా కుడికాల్వకు ఈనెల 28వరకు సాగునీరు విడుదల చేస్తాం : దావణగెరె జిల్లాధికారి

దావణగెరె,ఫిబ్రవరి18,ప్రభాతవార్త ప్రతినిధిః దావణగెరె జిల్లాలో భద్రా కుడికాలువ ద్వారా సాగు చేస్తున్న కాలువ చివరిభూములకు సాగు నీరందించేందుకు ఈనెల28వరకు భద్రానది నీరు విడుదల చేస్తామని దావణగెరె జిల్లా కలెక్టర్ డాక్టర్ఎంవి.వెంకటేష్ బాబు చెప్పారు.ఆయన ఆదివారం దావణగెరెలో భద్రా కుడిగట్టు కాలువ ఛీఫ్ ఇంజనీర్ ఎంబి.మంజునాథ్ మరియు ఇతర అధికారులతో సభ నిర్వహించారు.వేసవి ముదురుతు ఒడటంతో భద్రా కుడిగట్టు కాలువ కింద సాగుచేసే రైతుల మెట్టపంటల సాగుకు అవసరమయ్యే నీటిని ఈనెల 28వరకు వదులుతామని ఆదేశం చారు. ఎక్కడైన ఎగువ ప్రాంతాల రైతులు అడ్డుపడితే అవసరమైతే 144సెక్షన్ నిషే ధ ఉత్తర్వులు జారీచేసి అయినా కాలువచివరి భూములకు నీటిని వదలాలని కోరారు.ఇపుడు సదరు కాలువలో 10అడుగుల లోతు నీరు ప్రవహిస్తోంది. సుమారు 13అడుగుల వరకు నీటిని వదిలితే కాలువ చివరిభూ ముల్లోని పంటలకు నీరు అందుతుందని చెప్పారు.నీటిని పొదుపుగా వాడుకుని ఆరు తడి పంటలను సాగుచేయాలని రైతులకు మనవి చేశారు. సభలో జిల్లా బె స్కాం అధికారులు అదనపు జిల్లాధికారి ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## తుమకూరు విద్యార్థినుల హాస్టళ్లకు నాసిరకం బియ్యం సరఫరా : అధికారులను నిలదీసిన స్థానికులు

తుమకూరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త ప్రతినిధి : తుమకూరులోని జిల్లా బీసి విద్యార్థినుల హాస్టల్‌కు నాసిరకం బియ్యంసరఫరా కావటం పట్ల స్థానికులు విద్యార్థినుల తల్లితండ్రులు నిరసన వ్యక్తం చేశారు.ఆదివారం ఈమేరకు సదరుహాస్టల్ అధికారులను ప్రజలు ప్రశ్నించారు.తాము అక్కడి సిద్దగంగ మఠం నుంచి 3నెలలుగా హాస్టల్ రేషన్ తీసుకుంటున్నామని అధికారులు చెప్పారు.నాసిరకం బియ్యం సరఫరా ఎలా జరిగిందో పరిశిసామని విద్యాశాఖ అధికారులు చెప్పారు.దీనిపై సిద్దగంగ మఠం అడ్మినిస్ట్రేటర్ విశ్వనాథ్ మాట్లాడుతూ తాము బాలికల హాస్టల్‌కు మేలు రకమైన బియ్యాన్నిసరఫరా చేశామని మరి నాసిరకం బియ్యం మూటలు ఎక్కడినుంచి వచ్చాయో తమకు తెలియదని స్పష్టం చేశారు.సిద్దగంగ మఠంలోని పదివేల మంది విద్యార్థులకు ఇదే బియ్యం ఆహారాన్ని పంపిణి చేస్తున్నామని అన్నారు.నాసిరకంబియ్యం సరఫరా మతలబు ఏంటో సాంఘీక సంక్షేమశాఖ అధికారులు తేల్చాలని డిమాండ్ చేశారు.

## పాలన సౌలభ్యం కోసం బెళగావి జిల్లాను విభజన జరపాలి : హైకోర్ట్ సిజె కు ప్రకాష్ హుక్కేరి మనవి

బెళగావి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త ప్రతినిధి : పరిపాలన సౌలభ్యం కోసం బెళగావి జిల్లాను విభజించి కొత్త జిల్లాలనుఏర్పాటు చేయాలని సర్కారుకు సిఫార్సు చేయాలని హైకోర్ట్ ముఖ్యన్యాయమూర్తిని కర్ణాటక సర్కారు ఢిల్లీ ప్రత్యేకప్రతినిధి ప్రకాష్ హుక్కేరి మనవి చేశారు.ఆయన ఆదివారం బెళగావి జిల్లా చిక్కోడి తాలూకా కేంద్రంలో న్యాయవాదులనూతన భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.కిత్తూరు కర్ణాటక ప్రాంత జిల్లాల్లో బెళగావి అతి పెద్దజిల్లాగా ఉందని చెప్పారు.పరిపాలన సౌలభ్యం కోసం ఈ జిల్లాను చిక్కోడి గోకాక్ జిల్లాలుగా విభజించి సహకరించాలని కోరారు .న్యాయవాదుల భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గోన్న హైకోర్ట్ ముఖ్య న్యాయమూర్తి మాట్లాడుతూకొత్త జిల్లాల ఏర్పాటు రాజకీయ సంబ ంధమైన తీర్మానాలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు.రానర్త ప్రభుత్వంఏదైనా తీర్మానం చేస్తే తాము మద్దతు ఇస్తామని తెలిపారు.గతంలో ఉన్న జిల్లాలు విస్తీర్ణం చాలా దూరంగా ఉండటంతోప్రజలు ఒకమూలనుంచి మరోమూలకు చేరుకోవాలంటే కనీసం 300కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని ప్రకాష్‌హుక్కేరి చెప్పారు.పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాల ఏర్పాటు అనివార్యమని అన్నారు.

## రాజకీయ ప్రయోజనాల కోసమే రామ మందిరం నిర్మాణం :మంత్రి సంతోష్ లాడ్

హుబ్లీ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త ప్రతినిధిః వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు బిజెపి రామమందిరం నిర్మాణం రాజకీయ అవసరాల కోసం చేసిందని కార్మికశాఖ మంత్రి సంతోష్‌లాడ్ ఆరోపించారు.ఆయన ఆదివారం హుబ్బళ్లిలోవిలేకరులతో మాట్లాడారు.ఇన్నాళ్లు కేంద్రప్రభుత్వానికి రామమందిరం నిర్మాణం గురించి పట్టించుకోకుండా ఇపుడులోక్‌సభ ఎన్నికల్లో దేశప్రజల ధార్మికభావాలను రెచ్చగొట్టి గెలిచేందుకు రామమందిరం నిర్మాణం పూర్తిచేయించిబాలరామ విగ్రహ స్థాపన చేయించిందని ఆరోపించారు.బిజెపి ఏనాడు పేద ప్రజలు కష్టాలపాలైన సామాన్యుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు.అయోధ్యలో రామమందిరం నిర్మాణం స్థలం కూడా సరిలేదని అన్నారు.మతోన్మాదబిజెపి తాము కష్టాల్లో ఉన్న ప్రతీసారి దేశ ప్రజలను రెచ్చగొట్టి లాభం పొందిందని ఉదాహరణలతో వివరించారు. కర్ణాటకలోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 20పైగా సీట్లు గెలుచుకుని ప్రజల మద్దతు పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మమ్మల్ని అయిదు గ్యారంటీ పథకాలు గెలిపిస్తాయి.సిద్దరామయ్యకు మహిళల మద్దతు ఉందని చెప్పారు.

## కర్ణాటక వీరశైవ లింగాయత అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడిగా విజయానంద్ కాశప్పనవరు నియామకం

బాగలకోట,ఫిబ్రవరి18,ప్రభాతవార్త ప్రతినిధిః కర్ణాటక ప్రభుత్వం కొత్తగా రాష్ట్ర వీరశైవలింగాయత అభివృద్ధి కార్పొరేషన్‌కు నూతన అధ్యక్షుడిగా బాగలకోట జిల్లా కాంగ్రెస్ ఎంఎల్ఏ విజయానంద కాశప్పనవరు నియమించింది. ఈమేరకుఆదివారం ఆదేశాలు వెలువడ్డాయి.కర్ణాటకలో లింగాయత కులస్తుల సంక్షేమం కోసం విజయానంద్ సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలను పరిగణించి ప్రభుత్వం ఈయన్ని నూతన కార్పొరేషన్‌కు అధ్యక్షుడిగా నియమించింది.రాష్ట్రంలో బలమైన శక్తిగా ఉన్న వీరశైవ లింగాయతుల అభివృద్ధి కోసం యడ్యూరప్ప కాలంలో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారు.ఈసారి బడ్జెట్‌లో సిద్దరామయ్య భారీగా నిధులు కేటాయించి కాంగ్రెస్ పార్టీ లింగాయతులను మర్చిపోలేదనిగుర్తు చేశారు.

## జాకీ పరిశ్రమను పారద్రోలి నిరుద్యోగులను నట్టేట ముంచిన జగన్ క్షమాపణలు చెప్పాలి - టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు



టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు

అమడగూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

జాకీ పరిశ్రమను పారద్రోలి నిరుద్యోగులను నట్టేట ముంచిన జగన్ క్షమాపణలు చెప్పాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజుల నాయుడు డిమాండ్ చేశారు. మండలంలోని మహమ్మదాబాద్‌లోని తన స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్ధం పేరుతో రాప్తాడుకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్ నిరుద్యోగ యువతను మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలన్నారు. లేదంటే నిన్ను రాబోయే ఎన్నికల్లో ఓడించడానికి యువత కూడా సిద్ధంగా వుందన్నారు. రాయలసీమలో యువత కోసం పరిశ్రమల స్థాపన జరిగిందా, మూడు రాజధానుల్లో రాయలసీమకు న్యాయ రాజధాని అన్నావు మరి న్యాయ రాజధాని ఎక్కడ జగన్ అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకు హామి ఇచ్చిన విధంగా సిపిఎస్ రద్దు చేశారా నిరుద్యోగ యువత కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్‌సి అన్నారు మరి ఎక్కడ అని ప్రశ్నించారు. రాయలసీమను ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తానని, కడపలో స్టీల్ ప్లాంట్ పూర్తి చేసి రాయలసీమ ప్రజలకు అంకితం చేస్తానని ప్రగల్బాలు పలికి రాయలసీమ ప్రజలతో ఓట్లు వేయించుకుని 49 సీట్లు గెలిచి రాయ లసీమకు చేసింది జీరో అన్నారు. రాయలసీమలో కియా, టిసిఎల్, హీరో మోటర్స్, ఇసుజ లాంటి ఎన్నో కంపె నీలు, సెంట్రల్ యూని వర్సి టీలు, సాగు, తాగునీటి ప్రాజె క్టులు, అనేక మౌళిక సదుపాయాలు గత తెలు గుదే శం ప్రభుత్వంలోనే చంద్రబాబు నాయుడు మాత్రమే చేశారన్నారు. జగన్ కు దేవుడు ఓటమిని రాసి పెట్టారని వైసిపి నుండి పోటీ చేసేందుకు అభ్య ర్థులు లేక పక్క జిల్లాల నుండి తీసుకొస్తున్నారని రాయలసీమ ద్రోహి జగన్‌రె డ్డి అని రాయలసీమ ప్రజలంతా ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేషస్పందన



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కోన రోడ్డులో గల శ్రీవివేకానంద హైస్కూల్‌లో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యశిబిరానికి హాజరైన 109 మందికి శాంతిరాం ఆసుపత్రి కర్నూల్ వారిచే కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇందులో కంటి అద్దాలు అసవరమైన వారికి రెఫర్ చేయడం జరిగింది. శస్త్ర చికిత్సలకు అవసరమైన వారి వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు అవసరమైన వారికి మందులు వ్రాసివ్వడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్సలకు ఎంపికైన వారిని సోమవారం ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయించి తిరిగి బస్సులో యాడికి గ్రామానికి చేర్చడం జరుగుతుందని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అధ్యక్షులు బండారు బాలకృష్ణ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శాంతిరాం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమేష్‌చంద్ర, శేఖర్, మేనేజర్ వెంకటరాముడు, సిబ్బంది నాగార్జున, ఫౌండేషన్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు మెటికల చెన్నయ్య, గాంధీజీ స్కూల్ రామమోహన్, నిచ్చెనమెట్ల చంద్రశేఖర్, పల్లా ఆంజనేయు లు, సాకరే శంక రప్ప, ఉడుముల వెంకట రాముడు, కావలి సుధాకర్ (వెంకటాం పల్లి), వివేకా నందస్కూల్ కరస్పాండెంట్ ముద్దరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వివేకా నంద స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూపూడి ప్రభాకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కదిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

విదేశీ విద్య పథకం మార్పుపై వైకాపా నాయకులు జూపూడి ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలో కందికుంట నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్‌పై ప్రభుత్వ సామాజిక, న్యాయ సలహాదారులు జూపూడి ప్రభాకర్ మాట్లాడిన తీరు సరిలేదని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కంటే తమకు డబ్బే ముఖ్యమని, అంబేద్కర్ విదేశీ విద్య పేరును జగన్ విదేశీ విద్యగా మార్పు చేసినా అభ్యంతరం లేదని జూపూడి ప్రభాకర్ మాట్లాడటం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాజశేఖర్, విశ్వనాథ్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కదిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

లేనిస్ నేడు చూడు జనంలో ఉన్నాడు అనే పుస్తకాన్ని ఆదివారం పట్టణ ంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్‌గోపాల్ రచయిత ఎల్ఐసి అభి వృద్ధి అధికారి పిల్ల కుమార స్వామి తదితరులు ఆవిష్కరి ంచారు. ఈ సంద ర్భంగా రామ్‌భూపాల్ మ ఆట్లాడుతూ.. లెనిన్ జీవించిన కాలం అంతా పీడిత ప్రజల బాగుకోసం పని చేశారన్నారు. కార్ల్‌మార్క్ రచించిన సిద్దాం తాన్ని ఆచరణలో చూపిన మహనీయుడు లెనిన్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు సుబ్బిరెడ్డి, జివిఎల్ నరసింహులు, రాజేంద్ర, రమణ, రామకృష్ణ, బాబ్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం సభకు హాజరైన వైసిపి నాయకులు, కార్యకర్తలు



సిద్ధం సభకు బయల్దేరుతున్న నాయకులు, కార్యకర్తలు

తనకల్లు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలో ఆదివారం జరిగిన సిద్ధం కార్యక్రమానికి తనకల్లు మండలం నుండి దాదాపు 40 బస్సులు, కార్లు, జీపులు దాదాపు 60 వాహనాలలో వైసిపి నాయకులు, కార్యకర్తలు బయల్దేరి వెల్లడం జరిగింది. ఈ సిద్ధం సభకు కదిరి వైసిపి అభ్యర్థి మక్బుల్ అహ్మద్ నాయక త్వంలో కదిరి నియోజకవర్గ నుండి 30వేల మందికి పైగా బయల్దేరగా చీకటిమానిపల్లి చెందిన బైక్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 4 బస్సులు, 20 జీపులు దాదాపు 300 మంది కార్యకర్తలు సిద్ధం కార్యక్ర మానికి వెళ్ళారు. ఈ సందర్భంగా బైక్ భాస్కర్‌రెడ్డి మాట్లా డుతూ రాప్తాడులో జరిగే సిద్ధం కార్యక్రమానికి జగన్‌మోహన్‌రెడ్డి రావడంతో గ్రామాల నుండి భారీ ఎత్తున తరలి వెళుతున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పడు మడమ తిప్పడు అనే మనిషి అని గ్రామాలలో ప్రజలకు ప్రతి ఒక్కరికి అర్థమైందని, పాదయాత్రలో ఇచ్చిన హామీలు నాలుగున్నర సంవత్సరంలో ప్రతి ఒక్కటి నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి అని గర్వంగా చెప్పుకోవచ్చున్నారు. రాబోవు ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేయాలని, మక్బుల్ అహ్మద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని, ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్త కలిసికటుగా ఉండి సైనికులుగా పనిచేసి వైసిపి సత్తా ఏంటో చూపించాలన్నారు. పచ్చ జెండా వాళ్ల ప్రజలకు ఏమి చెప్పినా నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన కందికుంట



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కందికుంట

నంబులపూలకుంట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గూటిబైలు గ్రామానికి చెందిన ఎద్దుల వెంకట నారాయణ కుమార్తె వివాహానికి కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కంది కుంట వెంకటప్రసాద్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కందికుంటతో పాటు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు వివాహ వేడుకకు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించడం జరిగింది.

## సిద్ధం సభకు తరలివెళ్లిన వైకాపా నాయకులు



సిద్ధం సభకు తరలివెళుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

యాడికి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాప్తాడు వద్ద ఆదివారం నిర్వహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సిద్ధం బహిరంగసభకు మండల వ్యాప్తంగా పెద్దఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకట రామిరెడ్డి, బాలరమేష్ బాబు, బ్రహ్మానం దరెడ్డి, రామసుబ్బయ్య, తలారి నాగేష్, తదితర నాయకుల ఆధ్వర్యంలో వైకాపా కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యకర్తలకు నాయకులు భోజన వసతిని ఏర్పాటు చేశారు.

## జెడ్‌పిటిసి ఆధ్వర్యంలో సిద్ధం సభకు తరలివెళ్లిన నాయకులు



సిద్ధం సభకు బయలు దేరుతున్న జెడ్‌పిటిసి, నాయకులు

యల్లనూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాప్తాడులో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం బహిరంగసభకు జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి ఆధ్వ ర్యంలో భారీగా వైసిపి నాయ కులు, కార్యకర్తలు గ్రామాల నుండి తరలివెళ్లారు.


**ఉరవకొండ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, నెం.డి.642, ఉరవకొండ**

అనంతపురం జిల్లా, ఫోన్ : 257011

**బంగారు నగల వేలం ప్రకటన**

ఇందుమూలముగా తెలియచేయడమేమనగా ది ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు బంగారు నగలు తాకట్టు పెట్టిఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరిననూ, పలుమార్లు నోటీసులు పంపిననూ, తిరిగి చెల్లించనందులకు దిగువ కనబరచిన షెడ్యూల్ ప్రకారం తేది 29-02-2024న గురువారం సాయంత్రం 4 గంటలకు బ్యాంకు ఆవరణములో వేలం వేయబడును.

| వ నెం. | అప్పు తీసుకున్న తేది | అప్పు నెంబరు | ఖాతాదారుని పేరు - అడ్రస్ | అప్పు మొత్తం రూ. 29.02.2024 |
|---|---|---|---|---|
| 1 | 16.07.2018 | 17226 | బెస్త అలుకూరి S/o రామాంజనేయులు ఆమిద్యాల గ్రామం | 37,791.00 |
| 2 | 30.06.2020 | 18490 | బోయ నాగరాజు S/o వన్నూరప్ప ఉదిరిపికొండ గ్రామం | 20,129.00 |
| 3 | 20.08.2020 | 18785 | గుండ్ల పెద్దక్క W/o సుంకన్న, రాకెట్ల గ్రామం | 18,275.00 |
| 4 | 28.12.2020 | 18984 | గుండ్ల పెద్దక్క W/o సుంకన్న, రాకెట్ల | 90,646.00 |
| 5 | 22.02.2021 | 19068 | గోపాలప్పగారి తిప్పయ్యస్వామి S/o సుంకన్న, పాల్తూరు | 31,685.00 |
| 6 | 26.05.2021 | 19167 | మంగమ్మగారి వన్నూరుస్వామి S/o వంద్రప్ప, పాల్తూరు | 61,429.00 |
| 7 | 25.08.2021 | 19274 | బసాపురం మంజుల S/o హనుమంతు, హావళిగి | 24,604.00 |

వేలం షరతులు:

1. పై ఖతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియజేసినట్లు భావించవలెను.
2. అప్పు వసూళ్ళు నోటీస్‌లు అందనివారు, మరియు నోటీస్ తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీస్‌గా భావించి వేలం తేదీలోగా అప్పు మొత్తం చెల్లించవలెను.
3. వేలం ద్వారా వచ్చిన సొమ్మును బాకీ మొత్తంనకు సరిపోని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకొని మిగిలిన బాకీ మొత్తంను రాబట్టుకోబడును.

గమనిక: ఏ విధమైన నోటీస్ లేకుండానే వేలం రద్దు చేయుటకు, వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వహక్కులు కలవు. పై ప్రకటన మొత్తం ఖాతాదారులకు ఖర్చు వ్రాయబడును.

తేది: 19-02-2024

సి.ఈ.ఓ
ది ఉరవకొండ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఉరవకొండ.


## సర్పంచు ఆధ్వర్యంలో సిద్ధంకు తరలివెళ్లిన వైసిపి నాయకులు



సిద్ధం సభకు తరలివెళుతున్న సర్పంచు, వైసిపి నాయకులు

యల్లనూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాప్తాడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సిద్ధం సభకు ఆదివారం మండలంలోని తిరుమలాపురం సర్పంచు రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో భారీగా వైసిపి నాయకులు బయలుదేరి వెళ్లారు. ఇందులో భాగంగా గ్రామంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి భారీ సంఖ్యలో బస్సులో బయలుదేరి వెళ్లారు.

04ATP18_04ATP18.qxd 18-02-2024 PM 10:52 Page 1



# టిడిపి నేత అమిలినేని అన్నదానం

## - టిడిపి నేత అమిలినేని సురేంద్రబాబు స్వగృహ నిర్మాణం మొదలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో టిడిపి నేత అమిలినేని సురేంద్ర బాబు ఇంటి నిర్మాణం పనులు అదుర్స్ అనేలా ఉన్నాయి. గత వారం రోజు లుగా ఏనోటా విన్నా అమిలినేని పేరు మారుమ్రో గుతుంది. ఇదిలా ఉండగా అందుకు తగ్గట్టుగానే అమిలినేని సురేంద్ర బాబు ఇంటి నిర్మాణం పనులు వేగంగా సాగుతుండడం విశేషం. ఇందులో భాగంగా అధునాథన టెక్నాల జీతో నివాసం నిర్మిస్తున్నట్లు సమాచారం. ఫైల్ ఫౌండేషన్ పద్ధతిలో ఇంటి నిర్మాణం చేపడు తున్నట్లు తెలుస్తోంది. ఇంటి నిర్మాణం కోసం దాదాపు 2.5 ఎకరాల్లో ఇంటి నిర్మాణంతోపాటు నాయకులకు, కార్యకర్తల కోసం కొత్తకొత్త హం గులతో నిర్మిస్తున్నారని సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. ఇంటి నిర్మా ణంలో నాలుగు బెడ్ రూమ్స్, పెద్ద హాల్, వంట గదితోపాటు 5000 స్క్వైర్ ఫీట్‌లో ల్యాండ్ స్కెపింగ్ పనులు ప్రారం భం, ఇంటిలోపలికి వాహనాలు వెళ్లాడానికి రహ దారి, 1000 మంది కార్యక ర్తలతో సమావేశం నిర్వహించ డానికి ఒక పెద్ద హాల్, 150 మంది మండల స్థాయి నాయకులతో సమా వేశం నిర్వహించడానికి కాన్ఫరెన్స్ హాల్, 1700 మందికి భోజన తయారు చేసి వడ్డించడానికి వంటశాలతో పాటు భోజన శాల, కార్పోరేట్ స్థాయిలో 20 మందికూర్చుని పని చేసేలా ప్రత్యేక కార్యాల యం, ఒక్కొ సమస్యకు ఒక్కొ ఉద్యోగి పనులు చేసేలా 20 మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు సమాచారం. కళ్యా ణదుర్గం నియోజకవర్గ కేంద్రం తోపాటు మారు మూల ప్రాంతరం నుంచి వచ్చే ప్రజలకు ఆహ్లాదకర వాతావర ణం ఉండేలా పచ్చ దనం ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం.



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



ఇంటి నిర్మాణంలోని దృశ్యాలు

**అన్నదానం..** టిడిపి నేత అమిలినేని సురేంద్రబాబు కళ్యాణదుర్గం నియో జకవర్గం ప్రజలు, కార్యకర్తలు కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. ప్రతిరో జు మధ్యాహ్నం పట్టణంలోని కుందుర్పి రోడ్డు శ్రీ బ్రహ్మయ్య దేవాలయం దగ్గర అమిలినరేని సురేంద్ర బాబు వారి నూతన స్వగృహం నిర్మాణం పరిస రాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నేటి నుంచి మండలా ల నుంచి పట్టణానికి వచ్చిన టిడిపి కార్యకర్తలు అక్కడ మధ్యాహ్న భోజన సదు పాయాన్ని కల్పించారు. వారంలో రెండు లేక మూడు రోజునలు నాన్‌వె జ్ ఉంటుంది. ఈ సదుపాయాన్ని ఉపయోగించగలరు. ఈ నిర్ణయం పట్ల టిడి పి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సిఎం జగన్‌కు పవన్‌కళ్యాణ్ ఫోబియా పట్టుకుంది

## - జనసేన, టిడిపి పొత్తుతో వైసిపిలో వణుకు - 99 శాతం హామీలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి - పచ్చి అపద్దాలకే పరిమితమైన సిద్ధం సభ - జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఫోబియా పట్టుకుందని జనసేన, టిడిపి పొత్తుతో వైసిపిలో వణుకు మొదలైందని రాప్తాడు వేదికగా సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యా ఖ్యలు స్పష్టం చేశాయని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం నియోజ కవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ అన్నారు. సిద్ధం సభ వేదికగా పవన్ కళ్యాణ్‌పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. టీ గ్లాసు ఎక్కడ వుండాలో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని తుప్పు పట్టిన ఫ్యాన్‌ను ఎక్కడ వుంచాలో ఇంకా బాగా తెలుసన్న విషయం జగన్‌మో హన్‌రెడ్డి ఇప్పటికైనా తెలుసుకోవాలన్నారు. నీతి నిజాయతీ నిబద్ధత చిత్తశుద్ధి కలిగిన పవన్‌కళ్యాణ్ పట్ల ప్రజలు ఆకర్షితులవుతుండడంతో జగన్‌మో హన్‌రెడ్డికి జ్వరం వస్తోందన్నారు. జనసేన, టిడిపి కలిసికట్టుగా ముందుకు వెళ్తే తన ఉనికే ప్రశ్నార్థమవుతుందన్న భయంతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌పై అపద్దపు ఆరోపణ లు చేస్తున్నారని మండిపడ్డారు. మద్యపాన నిషేధం హామి ఏమైంది, వారం లో సిపిఎస్ రద్దు హామి ఏమైంది. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఏమైం ది. పరిశ్రమల స్థాపన ఏమైంది, పోలవరం నిర్మాణం ఏమైంది, ఈ విధంగా 99 శాతం హామీలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి సభావేదికగా రాష్ట్ర ప్రజల చెవిలో కాలీఫ్లవర్ పెట్టేందుకు 99 శాతం హామీలను మీ బిడ్డ పూర్తి చేశాడని చెబుతుండడం సిగ్గుచేటన్నారు. నా ఎస్‌సి, నా ఎస్‌టి, నా మైనార్టీ అని గుండె లు గుద్దుకుంటున్న ముఖ్యమంత్రి 27 ఎస్‌సి సంక్షేమ పథకాలను రద్దు చేసింది వాస్తవం కాదా మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించడం నిజం కాగా బిసిలపై వివక్ష చూపుతున్నది ప్రజలకు తెలియదా వీటన్నింటిని ఎలుగెత్తి చాటుతున్న పవన్‌కళ్యాణ్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ముఖ్యమంత్రి వ్యక్తిగత విమర్శలకు పరిమితమయ్యారన్నారు. జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా వైసిపి ఓటమి, జనసేన, టిడిపి ప్రజా ప్రభుత్వ స్థాపన తథ్యమని ఆయన ఉద్ఘాటించారు.



మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

# మాట తప్పడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య

## - సిద్దం సభలో జగన్ చెప్పిన వన్నీ అబద్దాలే - జిల్లా రైతాంగాన్ని నిండా ముంచారు - డ్రిప్‌లు.. స్ప్రింక్లర్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే - వైకాపా సర్కారుపై ధ్వజమెత్తిన వల్లపు సోమశేఖర్

కదిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మాట తప్పను, మడమతిప్పను అని ప్రగల్బాలు పలికే జగన్‌మోహన్‌రెడ్డి గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, మాట తప్ప డం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమవేఖర్ ఆరోపించారు. ఆదివారం ఈమేరకు పత్రిక ప్రకటన విడుద లచేశారు. రాప్తాడులో సిద ం సభలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి మ ఆట్లాడినవన్నీ అపద్దాలే అని జిల్లాపై ఏ మాత్రం కనికరం చూపకుండా అన్ని వర్గాల ప్రజలతోపాటు రైతాంగాన్ని నిట్టనిలువునా ముంచే శారన్నారు. 99 శాతం హామీలు నెరవేర్చామని చెప్పిన ఈ పెద్ద మనిషి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, సిపిఎస్ రద్దు మద్యపాన నిషేదం, మెగా డిఎస్సీ, పరిశ్రమలు, 45 ఏళ్లకే పెంఛన్, యువతకు ఉపాధి, ఇలా చెప్పుకుంటూ పోతే ఈ హామీ లు ఏమయ్యాయో తెలపాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన లేదన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో జిల్లా రైతాంగానికి పెద్ద పీట వేశారని 90 శాతం సబ్సిడితో డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు అందజేసిన ఘనత చంద్రబాబునా యుడుకే దక్కుతుం దన్నారు. 20 ఏళ్ల క్రిందటే రైతులపై ఉన్న మమకారంతో ముందు చూపులో భాగంగా అప్పుడే రైతులకు డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు అందజేశా రన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ అన్నదాత తదితర పథ కాల ద్వారా ఎంతో లబ్ది చంద్రబాబు చేకూర్చారన్నారు. అలాంటి వ్యక్తిపై లేని పోని అబాండా లను మోపడం ఎంత వరకు సమంజసం అని సూటిగా ప్రశ్నించారు. సకాలంలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విదేశ్య విద్యా పథకాన్ని అటకెక్కించిన ఘనత జగన్‌కే దక్కిందని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భవిష్యత్తు త రాలకు మార్గదర్శిగా ఉన్న చంద్రబాబుపై విమ ర్శలు చేయడం తగద న్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సోదరులను ఏ మాత్రం పట్టించుకో కుండా వారి పథకాలను రద్దు చేశారన్నారు. కార్పో రేషన్లను ప్రవేశ పెట్టి చిల్లి గవ్వ నిధులను ప్రకటించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్ర ంలో మట్టి, ఇసుక, మద్యం వ్యాపారం తప్పా ఎక్కడ కూడా అభివృద్ధి జాడ కూడా లేదన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలు అని చెప్పుకునే జగన్ ఆ వర్గాలపై దాడులు పెరిగిపోయాయని, ముఖ్యమంత్రిలో మాత్రం ఏ మాత్రం చలనం లేదన్నారు. వైకాపా ఆగడాలను భరించలేక నంద్యాలలో మైనార్టీ కుటుంబం రైలు కింద ఆత్మహత్య చేసుకున్న జగన్‌లో మాత్రం ఏ మాత్రం కనికరం కనిపించలేదన్నారు. దళిత డాక్టర్ సుధాకర్ మాస్కు అడిగినందుకు నడి రోడ్డుపై బట్టలు ఊడదీసి కొట్టినా ఘటన దళిత సోద రులు ఎవరూ మర్చి పోరన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు సిద్దం గా ఉన్నారని, సైకో ముఖ్యమంత్రి జగన్‌ను ఇంటికి పంపడం ఖాయమన్నారు.



వల్లెపు సోమశేఖర్

# జగన్మోహన్‌రెడ్డి మాకు ఆదర్శం.. ఆయన గెలుపు కోసం మేమంతా సిద్ధం

## - రాప్తాడు సిద్ధం సభకు పోటాపోటీగా తరలిన వైసీపీ శ్రేణులు - పామిడిలో చక్కర్లు కొట్టిన ఒంగోల్, పొదిలి, నెల్లూరు ఆర్టీసీ బస్సులు - బస్సులన్నీ రాప్తాడుకు ప్రయాణికులకు తప్పని తిప్పలు

పామిడి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మో హన్‌రెడ్డి తిరిగి బాధ్యతలు చేపట్టడం ఖాయమని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభా మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కె ట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకే శవరెడ్డి, ఆపార్టీ రూరల్, పట్టణ కన్వీ నర్లు పాళ్యం నారాయ ణరెడ్డి, జోజోడే కుమార్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధు సూద న్‌రెడ్డి పెర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డే మాకు ఆదర్శం ఆయన గెలుపు కోసం తామంతా సిద్ధం అంటూ రాప్తాడులో జరుగనున్న సిద్ధం సభకు ఆదివారం పట్టణ, రూరల్ ప్రాం తాల వైసీపీ శ్రేణు లు పోటాపోటీగా తరలివెళ్ళారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలు సమీ పిస్తున్న నేపద్యంలో సీట్ల పంపకానికి సిద్ధమైన వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి రాప్తాడులో ప్రతిష్టా త ్మకంగా చేపడుతున్న సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారావం సభను నిర్వహి స్తుండగా రాయలసీ మలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు పార్ల మెంట్, అసెంబ్లీ సీట్ల ను ఆశిస్తున్న వారంతా తమ తమ నియోజకవర్గాల నుండి భారీగా జమసమీ కరణ చేస్తున్న విషయం తెలిసిందే. గుంతకల్లు సీటు తనకే వస్తుందన్న విశ్వాసంతో స్థానిక ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి రాప్తాడు జగన్మోహన్‌రెడ్డి సద్దం సభను విజయవంతం చేయాలని ఆపార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయ టం ద్వార ఇక్కడి ప్రజాప్రతినిధులు, నాయకగణం ఎవరికి వారు శ్రేణులను తరలించటంలో సఫలీకృతులవ్వటం కారణంగా ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఒంగోలు, పొదిలి, నెల్లూరు ఆర్టీసీ డిపోల బస్సులు, ప్రైవేట్ పాఠశాలల బస్సుల్లో జై జగన్ జైజై జగన్ అంటూ నినాదాలను హోరెత్తిస్తూ తరలివె ళ్ళటం గమనార్హం. ఇదిలావుండగా ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఒంగోలు, పొదిలి, నెల్లూరు ఆర్టీసీ డిపోల బస్సు లన్నీ పామిడిలో చక్కర్లు కొడుతూ వైసీపీ శ్రేణులను రాప్తాడు సిద్ధం సభకు తరలించటం ఇక్కడి జిల్లాలోని ఆర్టీసీ బిపోల బస్సులన్నీ సిద్ధం సభకే వెళ్ళటం కారణంగా వస్త్రవ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్ది గాంచిన పామిడికి రాకపోకలు సాగించే వ్యా పారస్థులు, ప్రయాణికులకు అష్టకష్టాలు తప్పలేదు. పట్టణం గుండా ఇతర ప్రాంతాలకు ప్రయాణికులను తరలించే ఆర్టీసీ బస్సు లు రాకపోవటం వచ్చినా అవి ప్రయాణికులతో కిక్కిరిసిపోవటం కారణంగా అనేక ఇబ్బందులకు గుర వుతూ ఎలాగోల తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్న ఉదేశ్యంతో ఆటో లను ఆశ్రయించటం గమనించదగ్గ విషయం. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైసీపీ శ్రీరామ రక్షగా నిలుస్తాయని ఆయన మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్య తలు చేపట్టడం తద్యం అన్నారు.



సిద్ధం సభకు తరలివెళ్ళేముందు వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పి స్తున్న లావనూరు మధుసూదన్‌రెడ్డి.



సిద్ధం సభకు తరలివెళ్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి బృందం

# యువత కేరింతలకు హోరెత్తిన గుంతకల్

## - కార్యక్రమం జరక్కుండా కాఖీలా ఒత్తిళ్లు - అక్కడ శంఖారావం ఇక్కడ యుద్ధ సమరం

అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లు నియోజకవర్గంలోని పెరుమాళ్ల జీవానందరెడ్డి నివాసంలో జరిగిన మై ఫస్ట్ ఓ ట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి విజయ భేరి మోగించారు. ఒకవైపు ఏ ఒక్కరిని ఎటు వెళ్లకుండా వాలెంటీర్లు కాపలాగా ఉంచి అష్టదిగ్బంధనతో బలవంతంగా సిద్ధం కార్యక్ర మానికి బస్సులకు ఎక్కించి వారి కార్యక్రమాలకు జనాలను తీసుకెళ్తున్నప్పటికీ కట్టలు తెంచుకున్న యువతరం మాత్రం తమ భవిష్యత్తు కోసం మై ఫస్ట్ ఓట్ ఫర్ కార్యక్రమానికి పాల్గొండం చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు జీవానందరెడ్డి. ఈ కార్యక్రమంలో జీవానందరెడ్డి మాట్లాడుతూ.. ఎంతటి ఒత్తిళ్లు ఉన్నప్పటికీ ఈ రాక్షస పాలనలో తమ భవిష్యత్తును చక్కది ద్దుకోవడానికి బాబు భవిష్యత్తు గ్యారెంటీపై భరోసా ఉంచి ఈ కార్యక్రమానికి పాల్గొన్న ప్రతి ఒక్క యువ సైనికుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గుంతకల్లు నియోజకవర్గంలోని ఏపార్టీ వస్తే ఆ పార్టీలో వారి వంశ జాకీర్ అన్నట్టు వాడు పోతే వీడు, వీడుపోతే వాడు.. అన్నట్టు వరుసగా ఎమ్మెల్యేలు అవుతూ వస్తున్న ఈ రోజుటికీ గుంతకల్లుప్రజలకు ఒక్క పరిశ్రమ తెచ్చిన పాపాన పోలేదన్నారు. కళ్ల ముందున్న స్పిన్ మిల్లును అడ్డం పెట్టుకొని గెలు స్తున్నారే తప్ప ఏ రోజు కూడా అటువైపు కన్నెత్తి చూడని ఇలాంటి ఎమ్మెల్యేని ఎంచుకోవడం ఈ ప్రజలు చేసు కున్న దౌర్భాగ్యమన్నారు. తమ ప్రభుత్వం ఉన్నా లేకున్నా న మ్ముకున్న ప్రజలు ఏ రోజుకి కుటుం బాలు రోడ్డున పడకూ డదని కియా ఆటోమొబైల్స్, హైటె క్ సిట్ వాలీ గ్రీన్ గార్మెం ట్స్, లాంటి పరిశ్రమలను తెచ్చి ఈ రోజుకి వేల కుటు ంబాలకు ఆసరాగా నిలిచిన ఘనత చంద్ర బాబుదన్నారు. ఎన్నుకున్న పాపానికి బల వంత ంగా మీటింగులకు తీసుకెళ్లగ లరేమో కానీ ఓటును మాత్రం వేయించలేరని, ఈ సారి మాత్రం యువత వేయ బోయే ఓటు అనే ఆయుధానికి ఈ నరకాసులంతా బలి కావాల్సిం దేన న్నారు. అక్కడ యువనేత శంఖారావం, ఇక్కడ యువత సమరం మొ దలైం ది జగన్.. ఇక సిద్ధం కండి మూట ముల్లె సర్దుకోండి అని ధ్వజమెత్తారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి ఈ కార్యక్రమంలో నియోజక వర్గానికి చెందిన మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ మొదటి ఓటు కలిగిన యువ కులు, తెలుగుదేశం కార్యకర్తలు మొదలైన వారు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

# బిసి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులకు ఆహారం పాకెట్లు, మంచినీటి అందజేత

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్న సిద్ధం సభలో బిసి సెల్ రీజనల్ విభాగం అధ్యక్షులు బిసి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆహారపు పాకెట్లను, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. రాప్తాడు వద్ద జరిగిన సిద్ధం సభ ప్రాంగణంలో బిసి రమేష్‌గౌడ్ ప్రత్యేక వాహనం ద్వారా పార్టీ శ్రేణులకు అవసరమైన ఆహార పాకెట్లను, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా బిసి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ నాయకత్వంలో దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని రీతిలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధించారన్నారు. పేదవాడిసంక్షేమం, అభివృద్ధి కోరు తున్న ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు సీఎం కావాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు. తనవంతుగా సిద్ధం సభలో సేవ చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతపురం నుంచి సిద్ధం సభ ద్వారా ఎన్నికల శంఖారావం పూరించడం సంతోషాన్ని ఇచ్చే అంశం అన్నారు. కార్యక్రమం లో చింతా సోమశే ఖర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రమణారెడ్డి, హేమకిరణ్, ఇదాయ తుల్లా, ఇర్షాద్, వెంకటేష్, భాస్కర్, చెంద్రాయుడు, దాదు, మణి కంఠ తదితరులు పాల్గొన్నారు.



సభా ప్రాంగణంలో ఆహారం,మంచినీళ్లు అందిస్తున్న బిసి రమేస్‌గౌడ్

# ఫోటో గ్రాఫర్‌పై వైసీపీ కార్యకర్తలు దాడి

అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడులో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభ సందర్భంగా ఒక దినపత్రిక ఫోటో గ్రాఫర్ కృష్ణపై వైసీపీ కార్యకర్తలు తీవ్రంగా దాడి చేశారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన కృష్ణను అనంత పురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యచికిత్సలు నిర్వహించి తర్వాత ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహిస్తున్నారు. దాడి జరిగిన సమయంలో కొందరు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అల్లరి మూకలు విడిచిపెట్ట కుండా దాడికి పాల్పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. సభ బయట జనానికి సంబంధించి ఫోటోలు చిత్రీకరించే సమయంలోనే దాడి చేసినట్లు తెలుస్తోంది. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి నియోజ కవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు జెఎం జకీవుల్లా, జెఎల్.మురలీ, రాయల్ మురళీ తదితరులు ఆసుపత్రికి వెళ్లి ఫోటోగ్రాఫర్ కృష్ణను పరామర్శించారు. ఈ సంఘటనను ఎపియుడబ్ల్యూజె జిల్లా గౌరవా ధ్యక్షులు ఆర్.భోగేశ్వర్‌రెడ్డి, ఏపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు పయ్యా వుల ప్రవీణ్, ప్రధా న కార్యదర్శి అయూబ్‌తో పాటు, జర్నలిస్టు అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్య క్షులు పున్న మిరాజు, రాష్ట్రప్రధాన కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, వేరువేరు ప్రకటనల్లో ఖండించారు. ఈ సంఘటనకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగకుండా అధికారులు గట్టిచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.





దాడికి గురైన ఫోటో గ్రాఫర్ కృష్ణ

# అభివృద్ధిని ఆదరించండి.. గెలిపించండి

## - మాజీ శాపనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి - నగరంలోని రెండవ డివిజన్‌లో మూడవ రోజు ప్రచారం

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

అభివృద్ధిని ఆదరించి గెలిపించాలని, అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. ఆదివారం నగర ంలోని రెండవ డివిజన్ గుత్తి రోడ్‌లో అశేష జనవాహిని మధ్య మూడవ రోజు ప్రచారాన్ని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ప్రారంభించారు. టిడిపి, జనసేన బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తే నగరాభివృద్ధి సాధ్యమవు తుందని, వైసీపీ నాలుగు సంవత్సరాల 11 నెలల పాలనలో అభివృద్ధి ఎక్కడ కనిపించలేదని, ప్రజలు ఎక్కడికెళ్లినా ఇంటి పట్టా కావాలి, ఇల్లు కావాలి, ఇంటి బిల్లు ఇంకా రాలేదని, మురికి నీటి సమస్య అధిక ధరలతో సతమతమవుతున్నారన్నారు.

**అభివృద్ధి మాతోనే సాధ్యమైంది :** అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమైందని, గత ఐదేళ్ల కాలంలో చేసి చూపిం చామన్నారు. వచ్చే రెండు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం రానుందని నగరం లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్‌డ్రైనే జీతోపాటు, డంపింగ్ యార్డును దూరంగా తరలిస్తామన్నారు. గత ప్రభుత్వంలోనే నగరాభివృద్ధి సాధ్యమైందని, వైసీపీ నాలుగు సంవత్సరాల 11 నెలల కాలంలో చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు సాలార్‌బాషా, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, డిస్కోబాబు, డిస్ నాగరాజు, సరిపూటి రమణ, నటేష్‌చౌదరి, జేయం బాషా, పరమేష్, నారాయణస్వామి యాదవ్, రాజారావు, సుధాకర్ యాదవ్, మారుతికుమార్‌గౌడ్, గుర్రం నాగభూషణ, బంగి నాగ, సుధాకర్‌నాయులు, మార్కెట్‌మహేష్, ముక్తి యార్, తెలుగు మహిళలు స్వప్న, విజయ్ శ్రీరెడ్డి, సంఘ తేజస్విని, కృష్ణవే ణి, సరల, జానకి, సుజాత, వసుంధర, హసీనా, షరీనా, మేడ మణమ్మ, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

# సీనియర్ ఏపిఎల్ టి-20 క్రికెట్ మ్యాచ్‌లు

అనంతపురం క్లాక్‌టవర్,పిబ్రవరి 18,ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో ఆదివారం జరిగిన ఏడిసిఏ సీనియర్ ఏపిఎల్ టీ-20 9వ రౌండ్ మ్యాచ్‌లో దినేష్ గ్రానైట్స్ క్లబ్ హిందూపురం,జీఎన్‌జీ,ఐఒసి గుంతకల్లు జట్లు ప్రత్యర్థి జట్లపై విజయం సాధించాయి.కే.బధు ఆచారి పర్యవేక్షణలో మ్యాచ్ లు జరిగాయి.ఏడిసిఏ కార్యదర్శి,కోచ్‌లు కె.నరేస్,ఆర్,కుమార్, ఆర్,ప్రవీణ్,ఎస్ ఆండ్ సీ బొమ్మన్న పాల్గొని ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లను అందజేశారు. డైనమిక్ క్రికెట్ క్లబ్ 20 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 168 పరుగులు చేశారు.ఏవిఎస్ జట్టు 19.4 ఓవర్లలో 10 వికెట్లు నష్టపోయి 127 పరుగులు చేశారు.డైనమిక్ క్రికెట్ క్లబ్ 41 పరుగుల తేడాతో గెలచింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ రామ్‌కు ఆవార్డును సర్ధార్ మరియు సుధాకర్‌లు అందజేశారు.దినేష్ గ్రానైట్స్ తాడిపత్రి 15 ఓవర్లలో ఒక వికెట్ నష్టపోయి 180 పరుగులు చేశారు.స్పాట్‌లైట్ అకాడమీ తాడిపత్రి 15 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేశారు.దినేష్ గ్రానైట్స్ తాడిపత్రి 105 పరుగుల తేడాతో గెలచింది.ప్లేయర్ ఆప్ ద మ్యాచ్ జయంత్ కృష్ణకు అవార్డును రమేష్ ప్రదానం చేశారు.గ్రూట్ బత్తలపల్లి 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 140 పరుగులు చేశారు.జీఎన్‌జీ అనంతపురం 16.2 ఓవర్లలో 6 వికెట్లు కోలోపయి 145 పరుగు లు చేశారు.జీఎన్‌జీ అనంత పురం 4 వికెట్ల తేడాతో గెలచిం ది.ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ పవన్.ఐఒసి గుంతకల్లు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేశారు.అమిగోస్ లెవన్ అనంతపురం 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 124 పరుగులు చేశారు.ఐఒసి గుంతకట్లు 33 పరుగుల తేడాతో విజయం సాధించింది .ప్లేయర్ ఆప్ ద మ్యాచ్ సబ్బీర్.



ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందిస్తున్న దృశ్యం

# పలువురు వైసీపీలో చేరిక

ధర్మవరం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ధర్మవరం మండల పరిధిలోని గోట్లురు గ్రామ ంలో పవన్, కుటు ంబ సభ్యులతో పాటు తన మిత్ర బృంద ంతో కలిసి 50 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్ ఆర్‌సిపి పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి వారికి క ండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పవన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకం మాకు ఎంతో నచ్చిందని, కులాలకు రాజకీయాలకు అతీతంగా ఇటువంటి పథకాలు మా గ్రామంలో అందరినీ ఆకట్టుకున్నాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారికి, రాజకీయాలకి అతీతంగా ఎ న్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘాలప్ప తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

# టిడిపిలోకి భారీగా చేరికలు

## పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కందికుంట



పార్టీలోకి చేరిన వారితో కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రూరల్ మండల పరిధిలోని కాల సముద్రం, ఎర్రదొడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆదివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంది కుంట వెంకట ప్రసాద్ సమక్షం లో పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి కందికుంట కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల విసిగిపోయిన వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి వలస బాట పడుతున్నారని వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనపై ర్యాలీ

అనంతపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి

మత్తు పదార్థా లను నిర్మూలిద్దామని, ఉత్తమ సమాజా న్ని నిర్మిద్దా మని నినదిస్తూ జమా అతే ఇస్లామీ హింద్ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నగరం లోని రుద్రంపేట ఏరియా చంద్రబాబుకొ ట్టాలులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా జమాత్ అనంతపురం శాఖ అధ్య క్షులు నవాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు చేపట్టిన ఉద్యమం ముగింపుసందర్భంగా ర్యాలీ చేపట్టామని అన్నారు. విద్యా సంస్థ ల్లోను, పలు జనాభా రద్దీ ప్రాంతా ల్లోను విస్తృతంగా ప్రచారం చేపట్టామని అన్నారు. మత్తు పదార్థాల వల్ల కలి గే దుష్ప్రభావాల గురించి, నష్టాల గురించి ప్రజలకు, విద్యార్థులకు, యువకులకు అవగాహన కల్పిం చామని అన్నారు. ఈ ర్యాలీలో జమాఅతే ఇస్లామీ హింద్ నాయకులు హాజీపీ రా, ఏజాజ్, అహ్మద్, జీలాన్, గని, అన్సర్, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న జమాఅతే హింద్ సభ్యులు

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా రుక్మిణీ కళ్యాణం

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

శ్రీసాయికృష్ణ ఫంక్షన్‌హాల్‌లో (గీత మందిరం) మంచి వరుడు లేదా మంచి వధువు కోరుకునే యువతి యువకులకు సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో రుక్మిణీ కళ్యాణం నిర్వహించారు. ఈ రుక్మిణీ కళ్యాణం, పూజా కార్యక్రమాలు హైదరాబాద్ జీయర్‌స్వామి శిష్యులు మాధవచార్యులు, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట గోపూజతో ప్రారంభమై విశ్వక్ సేన ఆరాధన నిర్వహించారు. అనంతరం పుట్టపర్తికి చెందిన ప్రముఖ ప్రవచన కర్త అన్నాజీ రుక్మిణీ కళ్యాణంపై ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. 8 మంది కన్నె పిల్లలను కృష్ణుడు భార్యలుగా భావించి కన్యకాపూజ నిర్వహించి పెళ్లి కాని యువతి యువకులకు ప్రత్యేక పూజ నిర్వహించి వరుణ వాయనం ( టెంకాయ, జిల్లా కర్రబెల్లం, కళ్యాణ అక్షింతలు) అందించామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మనూరు నాగరాజు దంపతులు, సంధ్యామూర్తి, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



రుక్మిణీ కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం